# GOVERNMENT DEGREE COLLEGE, MANTHANI

**Re accredited with B+ by NAAC, Bangalore & ISO Certified Institution**

## Dr. B.R AMBEDKAR 132nd JAYANTHI (14-04-2023)

Press Clipping 1

ఆంధ్రప్రభ

Estd. 1938

www.prabhanews.com Journalism first!

### ఘనంగా ముందస్తు అంబేద్కర్ జయంతి వేడుకలు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ తాహేర్ హుస్సేన్

**మంథని రూరల్, ఏప్రిల్ 13 (ప్రభన్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి ముందస్తు వేడుకలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంథని మండలంలోని మల్లెపల్లి గ్రామ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ తాహేర్ హుస్సేన్ అధ్యక్షతన రాజనీతి శాస్త్రం, చరిత్ర, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ముందస్తు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ తాహేర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, రాజకీయవేత్త, సామాజిక సంస్కర్త, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన కల్పించిన రిజర్వేషన్లు అణగారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపుతున్నాయని, కుల వివక్షతకు ఆయన చేసిన పోరాటం మరువలేనిది అని తెలియజేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా విద్యార్థిని, విద్యార్థులు నడుచుకొని భారత దేశ అభివృద్ధి కి తోడ్పడాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ఐక్యుఏసి కో ఆర్డినేటర్ డా.భారత్, అకడమిక్ కో ఆర్డినేటర్ కృష్ణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి లక్ష్మీ నారాయణ, రాజనీతిశాస్త్ర అధ్యాపకులు అమర్నాథ్, చరిత్ర అధ్యాపకులు సతీష్, ఇతర అధ్యాపకులు పర్శయ్య, ముకుందాం, సుదర్శన్, మానస, రజిత, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

Press Clipping 2

నవతెలంగాణ

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తుగా అంబేద్కర్ జయంతి



జయంతి నిర్వహిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

**నవతెలంగాణ – మంథని**

మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం, చరిత్ర, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ముందస్తుగా గురువారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎండి తాహెర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, రాజకీయవేత్త, సామాజిక సంస్కర్త, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు అణగారిన వర్గాల జీవితాలలో వెలుగులు నింపుతున్నాయన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు నడుచుకొని భారతదేశ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఐక్యుఏసి కో– ఆర్డినేటర్ డాక్టర్ భారత్, అకడమిక్ కో ఆర్డినేటర్ కృష్ణ, ప్రోగ్రాం అధికారి లక్ష్మీనారాయణ, రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు అమర్నాథ్, చరిత్ర అధ్యాపకుడు సతీష్, ఇతర అధ్యాపకులు పర్శయ్య, ముకుందాం, సుదర్శన్, మానస, రజిత, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




